- ఏ క్షణమైనా ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి
- జైల్లో కేజ్రీవాల్‌కు వేధింపులు.. ఆప్ ఆరోపణ
- భార్యను చంపిన భారతీయుడిపై 2కోట్ల రివార్డ్
- కాంగ్రెస్‌ను నమ్మితే మునుగుడే: నిషా బంగ్రే
- బోర్న్‌విటా హెల్త్ డ్రింక్ కాదు: కేంద్రం

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

ఆదివారం SUNDAY 14.4.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 + 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16 + 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 290 ‖ వెల (Price) రూ.8.00

షష్ఠి

ఆదివారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-32. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి ఉదయం 11-43 వరకు, తదుపరి సప్తమి. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 1-35 వరకు. వర్జ్యం: ఉదయం 9-29 నుంచి ఉదయం 11-08 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-57 నుంచి సాయంత్రం 6-31 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-51 నుంచి సాయంత్రం 5-41 వరకు. అమృతకాలం: పగలు 3-15 నుంచి సాయంత్రం 4-54 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





• మార్పు ఆరంభం: చేవెళ్ల జనసంద్రం

లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ చేవెళ్లలో శనివారం సాయంత్రం బీఆర్‌ఎస్ నిర్వహించిన ప్రజాఆశీర్వాద బహిరంగ సభకు అశేషంగా తరలివచ్చిన ప్రజలు

చేవెళ్ల నుంచి కేసీఆర్ యుద్ధభేరి

# కాంగ్రెస్ కర్కశం.. బీఆర్‌ఎస్సే అంకుశం

## సర్కారు మెడలు వంచేది ముమ్మాటికీ గులాబీ దళమే

హామీలను ఎగవేస్తున్న కాంగ్రెస్ పనిపట్టండి

లోక్‌సభ ఎన్నికల్లో ఓటు అనే కొరడాతో కొట్టండి

రాష్ట్రానికి మేలుచేయని బీజేపీకి ఓటెందుకెయ్యాలె?

రెండు పార్టీలకు సురుకుపెట్టాల్సిందే: కేసీఆర్

బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార భేరి మోగింది.. చేవెళ్ల నుంచే కదన శంఖారావాన్ని పూరించింది. లోక్‌సభ ఎన్నికల తొలి ప్రచార సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.

బీఆర్‌ఎస్ పనైపోయిందంటూ కొన్నిరోజులుగా పనిగట్టుకుని జరుగుతున్న దుష్ప్రచారాన్ని జనబాహుళ్యం ముందు బద్దలుకొట్టింది బీఆర్‌ఎస్. వ్యూహకర్తలల్లిన సాలెగూడులో సోషల్‌మీడియా ఆడుతున్న మైండ్‌గేమ్‌ను మైదానంలో తుత్తునియలు చేశారు కేసీఆర్.

చేవెళ్ల గడ్డ నుంచి కాంగ్రెస్, బీజేపీలకు గట్టి హెచ్చరికలు పంపారు గులాబీ దళపతి. మాయచేయడమే మార్పు అనుకునే వారి ఆటలిక సాగవని అల్టిమేటం ఇచ్చారు. 'మౌనంగా ఉండే సమస్యే లేదు. యుద్ధం చేసుడే..' అని రణన్నినాదం చేశారు. బీసీలకు దమ్ముంటే బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలంటూ కూసి'నోళ్లు' మూత పడేలా కాసానిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

నాలుగున్నర నెలల్లోనే తామేం కోల్పోయామో ప్రజలు గ్రహిస్తున్నారనటానికి బీఆర్‌ఎస్ చేవెళ్ల సభ విజయవంతమే సంకేతమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పిడికెడు నాయకులు వెళ్లిపోయినా.. పిడికిలెత్తిన కార్యకర్తలు లక్షలాదిమంది గులాబీజెండాతోనే ఉన్నట్టు మరోసారి నిరూపితమైందని వారంటున్నారు.

### • బతికున్నన్ని రోజులు పోరాడుతా

బీఆర్‌ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రయోజనాల కోసం. పదేండ్లు అన్నివర్గాల వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నం. ఇవాళ నా కండ్లముందే అవన్నీ పోతుంటే, బాధ కలుగుతున్నది. నేను ఒక్కటే మీకు చెప్తున్నా! బతికున్నన్ని రోజులు తెలంగాణ ప్రజలకు మంచి జరగటం కోసం పోరాడుతానే తప్ప.. నోరు మూస్కోని కూర్చోను. వందకు వందశాతం బీఆర్‌ఎస్ మీతోనే, మీ ప్రయోజనాల కోసమే ఉంటది. -కేసీఆర్

- ప్రజాసంక్షేమంపై కాంగ్రెస్ సర్కారుకు చిత్తశుద్ధి లేదు
- అందుకే పదేండ్ల నాటి కష్టాలు మళ్లీ మొదలైనయ్
- తులం బంగారమేది? స్కూటీ అన్నరు లూటీ చేస్తున్నరు
- రియల్ ఎస్టేట్ నాశనం వెనుక బ్రోకర్లు, జోకర్లు ఎవరు?
- చెప్పినట్టే రూ.12లక్షల దళితబంధు ఇచ్చి తీరాలె
- లేకపోతే 1.3లక్షలమంది దళితబిడ్డలతో దండయాత్ర
- ప్రజలే హంటర్ కావాలె.. కాంగ్రెస్ పార్టీని వేటాడాలె
- బీసీల శక్తిని, రాజకీయ చైతన్యాన్ని చాటిచెప్పాలె
- చేవెళ్లలో కాసాని గెలుపు ఇప్పటికే ఖాయమైంది
- ప్రజాఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

కొత్తవి రాకపోయినా.. ఉన్నవి ఊడగొడుతున్నరు. అందుకే ప్రజల చేతుల్లో ఓ అంకుశం కావాలె. ఒక హంటర్ కావాలె. రాష్ట్రంలో కాంగ్రెస్ మెడలు వంచి పనిచేయించే అంకుశం బీఆర్‌ఎస్. రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాలను బీఆర్‌ఎస్ గెలవాల్సిన అవసరం ఉన్నది. చేవెళ్ల నుంచి ఓ పదునైన అంకుశం మన బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్. అనుభవం ఉన్న వ్యక్తి. బలహీన వర్గాల వ్యక్తి. ఆశీర్వదించండి.

- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): 'తెలంగాణ ప్రజలు, రైతుల చేతుల్లో ఉన్న ప్రభుత్వం పక్కకు జరిగినంత మాత్రాన ఇన్ని బాధలు ఎందుకు పడాలి? అందుకే ప్రజల చేతుల్లో కాంగ్రెస్ మెడలు వంచి పనులు చేయించే అంకుశం కావాలి. అంటే కచ్చితంగా తెలంగాణలోని అన్ని ఎంపీ స్థానాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలవాలి' అని

› 2వ పేజీలో


బీజేపీతో ఏ వర్గానికీ న్యాయం జరగలేదు. ఒక మత్తులో, ఒక మతంలో, ఒక పిచ్చిలో పడి ఓటేస్తే మనం కూడా పిచ్చిలేసిపోతం తప్ప మన అవసరాలు తీరవు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొండి బీజేపీ ప్రభుత్వం వాటిని నింపటం లేదు.

– కేసీఆర్

## బీజేపీకి నూకలు బుక్కిద్దాం

- మతపిచ్చి లేపడం తప్ప చేసిందేంలేదు
- నా మెడమీద కత్తిపెటినా మీటర్లు పెట్టలె
- మోడీ తప్పితే ఈడీ.. ఆ పార్టీ పాలసీ
- ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇయ్యలె.. ఒక్క నవోదయ బడీ కేటాయించలె
- బీజేపీకి ఒక్క ఓటైనా ఎందుకెయ్యాలె?
- చేవెళ్ల సభలో ప్రజలకు కేసీఆర్ పిలుపు

› 4







# రమణా.. లోడెత్తడం లేదురా!

## టెండర్లలో కొన్న ధాన్యం ఎక్కడిది అక్కడే! 35 లక్షల టన్నుల్లో ఎత్తింది 5 వేల టన్నులే!

- 90 రోజుల గడువులో మిగిలింది 40 రోజులే
- ధాన్యానికి బదులుగా డబ్బుల కోసం ప్రతిపాదన
- క్వింటాలుకు అదనంగా రూ. 250 డిమాండ్
- అయోమయంలో పౌరసరఫరాల శాఖ



హైదరాబాద్, ఏప్రిల్ 13(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో టెండర్లలో విక్రయించిన ధాన్యం పరిస్థితి చూస్తుంటే ఓ సినిమాలోని డైలాగ్ గుర్తొస్తున్నది. టెండర్లలో ధాన్యాన్ని దక్కించుకున్న సంస్థలు తరలించేందుకు మాత్రం ససేమిరా అంటున్నాయి. మొత్తం 35 లక్షల టన్నుల ధాన్యాన్ని వేలంలో విక్రయిస్తే ఇప్పటి వరకు ఎత్తింది 5 వేల టన్నులే. దీనివెనక కూడా మాస్టర్ ప్లాన్ ఉన్నట్టు తెలిసింది. ఎక్కడ ధాన్యం అక్కడ ఉండగానే 'వ్యాపారం' పూర్తిచేసే › 11వ పేజీలో

### దిగిరాని ట్రేడర్లు.. నిలిచిన కొనుగోళ్లు

- జనగామలో కొలిక్కిరాని చర్చలు.. కేసులు వాపస్‌పై వ్యాపారుల పట్టు
- ఎంఎస్‌పీ ప్రకారం వడ్ల కొనుగోళ్లు సాధ్యం కాదంటూ సర్కారుకు స్పష్టీకరణ
- ఇకపై అన్ని రకాల ధాన్యం కొనుగోళ్లు ఆపేస్తామని ట్రేడర్ల సంఘం హెచ్చరిక

› 11



## ఎండిన పంటలకు మరో ఇద్దరు రైతులు బలి

- అప్పులు తీర్చే మార్గం లేక బలవన్మరణం
- ఉమ్మడి మెదక్ జిల్లాలో విషాదం
- నాగర్‌కర్నూల్ జిల్లాలో కరెంట్ షాక్‌తో రైతు మృతి

› 11

## వెంటిలేటర్‌పై 'గురుకుల' విద్యార్థి

- భువనగిరి పాఠశాలలో ఫుడ్ పాయిజన్
- 25 మంది విద్యార్థులకు అస్వస్థత

› 8

# జగన్‌పై రాళ్ల దాడి

ఎడమవైపు కనుబొమ్మపై గాయం

- ఏపీ సీఎం బస్సుయాత్రలో దుండగుల చర్య
- ఖండించిన బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్
- దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ): 'మేమంతా సిద్ధం' బస్సుయాత్రలో చురుగ్గా పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాళ్లదాడికి తెగబడ్డారు. విజయవాడలోని సింగ్‌నగర్ ప్రాంతంలో దాభాకొట్ల సెంటర్ వద్ద ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో సీఎం జగన్‌కు ఎడమ కంటి పైభాగంలో గాయమైంది. రాయి దెబ్బకు 'వై' ఆకారంలో కనుబొమ్మపైన శరీరం చిట్లిపోయింది. జగన్‌తోపాటు ఆయన పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి సైతం గాయపడ్డారు. దుండగులు గుల్లేరుతో గురి తప్పకుండా కొట్టినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. బస్సు పైనుంచి జగన్ ప్రజలకు అభివాదం చేస్తున్నప్పుడు ఈ దాడి జరిగింది. గాయం తగిలిన వెంటనే బస్సులోని వైద్య సిబ్బంది జగన్‌కు › 11వ పేజీలో

